# పరిచయము

గొల్లపూడి జోగారావుగారు

ఒకస్త్రీయొక్క దుఃఖమయ జీవితమిది. జీవిత విశేషమంతయూ నీ మానవప్రపంచములో ప్రేమకై ఫలవించిన యొక దీనురాలి చరిత్ర. ప్రేమకై ప్రాకులాడి సుఖముల త్యాగముచేసిన ఒక యోగ్యురాలి నిరాడంబరమైన బ్రతుకు.

నేను జన్మించినది ఉత్తర హిందూస్థానంలో ప్రసిద్ధికెక్కిన పట్టణం. జననీ జనకులు మరణించుటచే మాతాతగారి యింటివద్ద పెరిగేను. కన్యాత్వము పోకుండగనే మా తాత నాకు వివాహముజేసి పరమపదించేడు. వివాహసంబంధములో గాక అప్పట్లో చూచేను ' నాథునొక్కసారి. ఎనిమిది సంవత్సరములవరకు మరి ఆయన కనబడలేదు. ఎందుకు ప్రేమించానో అతణ్ణి ప్రేమించాను. అతడు యెచటికి పోయాడో, యెందుకు తిరిగిరాలేదో యెవరికీ తెలియదు. అతణ్ణి నాకు కూర్చమని మా కులదేవత యగు భవానీని నిత్యమూ ఆరాధించేదాన్ని. అతని మూర్తిని ధ్యానించుకుంటూ వంటరిగా దుఃఖంతో గడిపేదాన్ని కాలం. నామేనమామ భార్య నా యీ ప్రవృత్తికి సహించలేదు. ఆమె ఎన్నిసార్లు చెప్పినను నాయేకాంతసేవ మానలేదు. ఆమె నన్ను దూషించినది. నేనామెను నిందించలేదు. భవానీదేవిఆరాధన, నాథునిస్మరణ యివీనానిత్యకృత్యములు. తొమ్మిదవపత్సరము పూర్తిఅయినది. ఆమె అహంభావము, అసూయ, అసహనము, అతియశయించేయి. ఒకనాడామె నాయేకాంతమందిరములోనికి వచ్చినది. మోకరించి భవానీని ప్రార్థిస్తున్నాను. ఆమె మండిపడింది.

ఆమె—మానవా ?

నేను—భవానీ పూజ!

ఆమె—నాయింటినుండి పొమ్మ !!

నేను మారాడలేదు. ఆమె అవివేకమునకు నవ్వుకున్నాను. ఉన్నట్లుగానే అవలికి నడిచిపోయాను.

అతడు అమాయికుడు. ఆమె క్రూరురాలు. అతనిది జాలిగుండె. ఆమెది కఠినహృదయం. అతని ప్రేమ సంద్రంలో పెనుతుపాను రేగినది నాడు. "నాగడపలోనికి రానీను." ఏమి అనిరంకుశశాసనాధికారము? ఆమె గడపలోనికి రాకపోవుట నాకు సంతోషమే. అతడు వలవల యేడ్చేడు. ఆమె ఆనందబాష్పములు రాల్చినది. ఎందుకో ఆమె కింత ఆగ్రహము ?

ఆ అంధకారంలో జ్యోతల్లే వెలిగింది నా ప్రేమ హృదయం. భవానీ ఆలయమునకు బయలుదేరేను. ఆలయప్రాంతములో కాళ్లు వణికేయి. ఎందుకో? నీరసంచేతనుకున్నాను. భయంవేసింది. హృదయం ఆరాటపడ్డాది. అతణ్ణి స్మరించుకున్నాను. ఒకమానవ హృదయం భరింపరానంత దుఃఖంవుందినాలో. దేవి సాన్నిధ్యమునకు పోయాను. మోకరించి నమస్కరించేను. "బిడ్డా! ధైర్యంవీడకు." అనుమాటలు శ్రవణపుటముల మారుమ్రోగేయి. ఆ తన్మయమునుండి మేల్కొని పైకివచ్చేను. ఆ నీలిమాకారంలో ప్రకృతి భయంకరంగా వుంది. ఆలయంలోనే పరున్నా. నిద్ర పట్టింది. నిశ్చితాత్మకు యెక్కడ నిద్రపట్టదు గనక.

## ౨

"ఆమె త్యాగశీలిని. ఆమె జీవితము పరమాద్భుతము. పదివత్సరములబాలికదగ్గరనుండి భవానీదేవి నారాధించుచున్నది విదేశములకు పోయ్ని భర్త కొఱకై. అదిగో ఆమెపర్ణకుటీరం" అని చెప్పుగుంటూవుండేవారు నదికివచ్చి పోతూండే యాత్రికులు, నాజీవనప్రవృత్తిని గూర్చి వూరిలో తెలియనివారే లేరు. ప్రాతఃకాలముననే నదీస్నాతయై వచ్చు భక్తురాలికి పూజాపుష్పములు, ఫలములుగొని యిచ్చేవారు జాలిహృదయులగు ప్రజలు. ఆలయమునకు పోయి దేవీ ఆరాధన గావించి ప్రసాదమును పంచియిచ్చే

డాన్ని క్షుద్బాధా పీడితులకు. నానాథునిపై నేరచిం
చిన కీర్తనలు పాడుకునేదాన్ని నాలోనే.

పది సంవత్సరములు వెళ్లిపోయి పదకొండు ప్రవే
శించినది. ఆయన జాడలేదు. భవానీకి కృపకలుగ
లేదు. ప్రకృతి స్వభావసిద్ధమగు మానవదౌర్బల్యము
నన్ను వరించలేదు. నానుధావిలాపము యేలోకంలో
మ్రోగలేదో? నాఆకలిబ్రతుకింకా ప్రేమకై తపి
స్తూంది. ఎన్నోరాత్రుల్లు నదీ తరంగాల్లో తేలిపో
య్యేయి నాప్రార్థనా కీర్తనలు. ఆప్రశాంతంలో
రాలిన వోవండుటాకు, నదీతటమున వోపిల్లకెరటం
నాకై జాలిని వెలిబుచ్చేవి. ఇంకాయెన్ని హృద
యాలు జాలిజెందుచున్నవో యీ దుఃఖితకై.

## 3

ఆరుమాసములు వెళ్లిపోయాయి. నది కావల
యెవరో జమీందా రొకరు బంగళా కట్టిస్తున్నాడని
చలనంకలిగింది ప్రజాహృదయంలో. ఎంతకాలం?
ఒకటి, రెండు, మూడు రోజులు మాత్రమే. నాప్ర
ణయగీతము లింకా మారుమ్రోగుతున్నాయి ఆ నదీ
సైకతస్థలాల్లో. బంగళా తయారై పోయింది నాపర్ణ
కుటీరాని కెదురుగా. ఆనాడు గృహప్రవేశం.
వూరంతా నది కావలేవుంది. ఈమిషపెట్టి బీదలకింత
అన్నదానము చేశా డాధర్మాత్ముడు. ఆయనఔదా
ర్యము ప్రజాహృదయము నాకర్షించినది. ఆతని
సౌశీల్యం వినుతి కెక్కినది.

నాజీవన ప్రవృత్తిలో మార్పు కలుగలేదు. నాదేవీ
ఆరాధన, నాహృదయేశ్వరుని స్మరణ, ప్రశాంత
సమయాల్లో నాప్రేమహృదయం వెలిబుచ్చటం నిత్య
మూ జరుగుతూనే వుండేవి. రాత్రి పదిగంటలవు
తుంది. నిశ్శబ్దంగా వుంది నదీతీరమంతా. దూరాన్ని
దీపం మినుకుమినుకు మంటూంది బంగళాలో,
నీటిలోకాళ్ళుంచి గట్టున కూర్చున్నా. ఎప్పుడూలేని
ఆవేశం కలిగిందినాలో. హృదయం విచ్చి యెలుగెత్తి
పాడేను. నది కావలనున్న బంగళాలో కూడ మారు
మ్రోగింది నాపాట. పదినిముసములయినది. నదిలో
యెవరో వస్తున్నట్టుగావుంది. క్రమంగా నాకుకొన్ని
గజములదూరం వరకు వచ్చిందొకనావ.

"మీరెవరు ?"

అది పురుషకంఠస్వరము. అతడొక యువకుడు.

నేను—ఒకప్రేమ పిపాసి.

అతడు—అవివాహితయా ?

నేను—కాదు. అతడు దేశాంతర్గతుడు.

అతడు—ఎంతకాలమైనది ?

నేను—నేటికి పది సంవత్సరములపై పది మాస
ములు.

దీర్ఘనిశ్వాసం మానికడ సెలవుతీసుకొంది.

అతడు గొణుక్కున్నాడు "ఆమెయు నిట్లే
యుండవలెను." మబ్బుతునకచాటున ముసిముసి
నవ్వులు నవ్వింది తారక.

అతడు—ఏల యీజీవనము ?

నేను—అతనికొఱకై.

అతడు మరలిపోయేడు. నావ కినబడువరకు గమ
నించేను.

వారం గడిచింది. ప్రతిదినమూ వూర్లోకి పోయేవా
డాయన. ఆ ఔదార్యుని కూర్చి తెలుసుకోవలెనను
నభిలాషి కలిగింది మనసులో. నావ తిరిగివెళ్లిపోయే
టప్పుడు మాచేదాన్ని యెన్నో ఆశాపులకితమ్ము
లయ్యె కనులతో. నాడు దేవీఆరాధనగావించుకొని
కూర్చున్నాను కుటీరంలో. నామేనమామ లోనికి
వచ్చేడు. నాస్థితికి కనుల నీరునించే డాతడు.

"అతడొచ్చేడు."

"ఎవరు ?"......ఆత్రతతో

"నీభర్త—ప్రఫుల్లచంద్రుడు."

నానిరాశా హృదయం మందహాసం చేసినది.

"ఎచట నున్నాడతడు ?"

"ఇచటనే, నదికావల బంగళాలో."

ఏల యీ దైవసంఘటనము? నాహృదయం కొట్టుకుంది వడిగా.

"నేడే నేనాతని జూచితిని. నీస్థితి యాతనికి తెలియజేసెదను."

నేను మారాడలేదు. అతడు వెళ్లిపోయాడు. ఎన్నో వినూత్నభావములను రచించినది నామనసు. నన్ను స్వీకరించుట కాతడొప్పుకొనునా? నాజీవితమున కాతడసహ్యాయించుకొనునేమో.........

పూరంతా మాటు మణిగినది. నదివొడ్డునకు పోయాను. యాత్రికుల సందడి సమసిపోయినది. దూరంగాపోయిన్న ఒకటి రెండు పడవలుకూడ తిరిగి వచ్చాసేయి. అతడేల రాకుంటును. అతనిది విశాల హృదయం. ఇంకా యేవేవో ఆలోచనల్లో పడి పోయాను.

"సుధా !"

వెనుదిరిగి చూచేను. అతడే. నాఆర్తహృదయం పొంగిపోయింది. నావలోనికి 'రమ్మని చేయిచాచేడతడు. నేను జంకేను.

"సుధా !" అతడు మరలపిలిచేడు.

నేను లేచేను. మామయ్యాతనితో చెప్పియుంటాడా? నావదగ్గరకు పోయాను. అతడు నాహస్తమును బట్టుకున్నాడు. నాశరీరము గగుర్పొడిచినది. అతడు నన్ను నావలోనికి తీసుకున్నాడు.

"సుధా ! ఇక నిన్ను విడిచిపోను." దూరాన్ని తోపులో కోయిల 'కుహు కుహు' మని పాడింది కల్యాణగీతి. ఆ వెన్నెలరేయి ప్రశాంత సమయంలో రెండు ప్రేమహృదయములకు పరిచయము గలిగింది.

---

# తొలిప్రొద్దు

క్రా చంద్రశేఖరమ్ గారు

సూర్యుఁడనియెడుమృగరాజు శూరుఁడగుచు
నాకలినిబాపుకొనజూచి యాకసమున
తిరిగివేసారి, హేమంత దినమునందు
కాలమనుమత్తగజమును కరముచేత

మస్తకమువోది రక్తము, మంచిమంచి
ముత్యములనెల్లవిడనాడి, ముదముతోడ
నాకలినిదీర్చుకొనినాఁడు అభ్రవీధి
యందు;మిగిలినదానిని పొందఁగోరి

కావు'కావు'మటంచును కాకులెల్ల
చిందులాడుచునున్నవి చెట్లమీద.
అదిమొదల్గాగతొలిప్రొద్దు అరుణకాంతి
మంచుముత్యాలశోభగా మారిపోయె.